క్లుప్తంగా

ముగిసిన సప్తాహం

బేల: మండలంలోని కాంఘర్‌పూర్‌లో వారం రోజులుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా సప్తాహ వేడుకలు ఆదివారం ముగిశాయి. ఇందులో భాగంగా స్థానిక ప్రధాన వీధుల గుండా బాజీరావు బాబా చిత్రపటంతో పల్లకిని ఊరేగించారు. అనంతరం బాజీరావు బాబా ఆలయ ఆవరణలో ప్రధాన శిష్య బృందం ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి, బీజేపీ నాయకులు దత్తా నిక్కమ్, తాక్రే మురళీధర్, తాక్రే సందీప్, శివకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

శివ పల్లకి ఊరేగింపు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మహా శివరాత్రి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భీంసరి గ్రామంలో శివ పల్లకిని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. పంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో భీంసరి గ్రామానికి చెందిన విఠల్, జిట్ట విలాస్, సురేష్, తిరుపతి, అశోక్, ప్రకాష్, శంకర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల గ్రామంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అంతరాష్ట్ర కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేశ్ ప్రారంభించారు. 1978 నుంచి నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తాంసి జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, సర్పంచ్ లక్ష్మీనాగోరావ్, ఎంపీటీసీ పెందూర్ ఈశ్వర్, ఫడ్ జ్ఞానేశ్వర్, నానం రమణ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

'పానమంటివే పిల్లా' ప్రోమో విడుదల

ఆదిలాబాద్‌టౌన్: నృత్య కళాకారుడు మేకల సత్య రూపొందించిన 'పానమంటివే పిల్లా' ప్రోమో సీడీని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న విడుదల చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కోరియోగ్రాఫర్, డైరెక్టర్ మేకల సత్య రూపొందించిన వీడియోను యూట్యూబ్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గణేష్, కృష్ణ, శ్రీకాంత్, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

తాంసి: ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని ఆదిలాబాద్ డిపో మేనేజర్ కె.కల్పన అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని సావర్గాంలో ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణాలు చేయవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భారత్, ట్రాఫిక్ ఇన్‌చార్జి రాములు, కంట్రోలర్ తన్వీర్, సిబ్బంది పాల్గొన్నారు.

సేవే పరమావధిగా ముందుకు సాగాలి

ఎదులాపురం: సేవే పరమావధిగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు సాగాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమందర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 100 వారాలుగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంగెం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ కుమార్, సభ్యులు నవీన్, మహేందర్, సలీం, భారత జాగృతి అధ్యక్షుడు రంగనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి కల్పన అధికారిపై విచారణ చేపట్టాలి

ఉట్నూర్‌రూరల్: జిల్లా ఉపాధి కల్పన అధికారి కిరణ్‌కుమార్‌పై విచారణ చేపట్టాలని శ్యాం నాయక్ తండా సర్పంచ్ రాథోడ్ ధర్మనాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. శంకర్‌నాయక్‌తండాకు చెందిన దివ్యాంగుడైన శ్రీనివాస్‌కు ఉద్యోగం ఆశ చూపి లక్ష రూపాయలు లంచం తీసుకొని కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడని, దీంతో మోసపోయినట్లు భావించి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించడని తెలిపారు. ఆయనపై జరిపి, కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో దుర్గం సుభాష్, చౌహాన్ విశ్, సలావొద్దిన్, దాస్ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు

ఎదులాపురం: వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై టుటౌన్‌లో కేసు నమోదైంది. టుటౌన్ ఎస్సై బి.లాల్‌సింగ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్నూర్ శంకర్‌నాయక్ తండాకు చెందిన చౌహాన్ శ్రీనివాస్ పోలీయో (రెండు కాళ్లు పని చేయవు)తో బాధపడుతున్నాడు. రెండు సంవత్సరాలుగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జీసీసీ పెట్రోల్ పంపు ఉట్నూర్‌లో పని చేస్తున్నాడు. సీనియర్ అసిస్టెంట్ కిష్టు పని విషయంలో శ్రీనివాస్‌ను వేధిస్తుండేవాడు. దీంతో ఇటీవల శ్రీనివాస్ పాయిజన్ తాగి కలెక్టరేట్ వద్ద పడిపోయాడు. స్థానికులు రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ చికిత్స పొందుతున్నాడు. ఆయన తండ్రి చౌహాన్ వసంత్‌రావు ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


బేల: ర్యాలీలో యువకుల నృత్యాలు


తాంసి: నినాదాలు చేస్తున్న యువకులు

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు శివాజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో శివాజీచౌక్‌లో ఎమ్మెల్యే జోగు రామన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాగ్యనగర్‌లో శివాజీ జయంతి ఊరేగింపులో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ భక్తులకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ మజ్జిగ పంపిణీ చేశారు. ఇంద్రవెల్లి మండలంలోని శంకర్‌గూడలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఇచ్చోడ, బోథ్ మండల కేంద్రంలో శివాజీ విగ్రహానికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో యువకులు శోభాయాత్ర నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్


నేరడిగొండ: నివాళులర్పిస్తున్న నాయకులు, యువకులు


ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్


గుడిహత్నూర్: శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


ఆదిలాబాద్: మజ్జిగ పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్


బోథ్: శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బోథ్ ఎమ్మెల్యే బాపురావు


నార్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు


ఆదిలాబాద్: పూలమాల వేస్తున్న పాయల శంకర్


ఇచ్చోడ: శోభాయాత్రలో పాల్గొన్న యువత


ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


ఆదిలాబాద్‌రూరల్: తంతోలిలో..


జైనథ్: నిరాలలో..


తలమడుగులో..

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని వడూర్ ఉప సర్పంచ్ షేక్ ఫయ్యాజ్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్ ఆదివారం ఆయన నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జహీర్, మార్కెట్ డైరెక్టర్ ఉప్పు పోశెట్టి, సర్పంచ్ శంకర్, విశాల్, కార్తీక్ పాల్గొన్నారు.

మెగా రక్తదానం

గుడిహత్నూర్: ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని హిందూవాహిని, శ్రీరాంసేన ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శివ కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 88 మంది యువకులు రక్తదానం చేసి వారి దాతృత్వాన్ని చాటారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆర్యన్ మహరాజ్, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, అనిల్ లోఖండే, రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న మృతి తీరని లోటు

ఆదిలాబాద్‌టౌన్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న మృతి తీరని లోటని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆయన యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం బాధకమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.

గడియారం అందజేత

బోథ్: టీజీవీపీ ఆధ్వర్యంలో బోథ్ బస్టాండ్‌కు గోడ గడియారాన్ని ఆదివారం అందజేశారు. ప్రయాణికులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో అందజేసినట్లు ఆదర్శ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమంలో కంట్రోలర్ సాయన్న, రాజు యాదవ్, వీడీసీ అధ్యక్షుడు రాజు, కిషోర్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరుపులు పంపిణీ

ఎదులాపురం: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంకోలి, తంతోలి మార్గంలోని స్థానిక వికలాంగుల వసతి గృహంలో ఆదివారం పరుపులు పంపిణీ చేశారు. ఆదిలాబాద్ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు ఎండీ ముజాహిద్, సామాజిక కార్యకర్త ప్రియాంక హాజరై అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షుడు పాలకొండ శ్రీకాంత్, సభ్యులు ఆసిఫ్ అలీ, దమ్మ కీర్తి పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం ఆవిష్కరణ

బేల: మండలంలోని బెదోడ, కాంఘర్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నూతన శివాజీ విగ్రహాలను ఆదివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి వేడుకలు


ఎంపీపీని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు


శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

జైనథ్: మండలంలో శనివారం ప్రారంభమైన శివరాత్రి వేడుకలు ఆదివారంతో ముగిశాయి. పలు శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం ఉపవాస దీక్షలు విరమించారు. భోరజ్ రామలింగేశ్వర ఆలయం, కోర్ట శివాలయం, కంఠ కోటిలింగాల ఆలయం, పెండల్‌వాడ ఆత్మ లింగ హనుమాన్ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కోర్ట శివాలయంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ప్రత్యేక పూజలు చేశారు. పెండల్ వాడ ఆత్మ లింగ హనుమాన్ ఆలయంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ పూజలు చేశారు.

సిరికొండ: మండల వ్యాప్తంగా రెండో రోజు శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు కొండాపూర్, సుంకిడి శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో ఉపవాస దీక్షలను విరమించారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని సాలెవాడ(కె)లో శివ శంకర్ హరహర మహాదేవ్ దేవాలయంలో ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎంపీపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఆడె గజేందర్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పొచ్చెర, కుచులాపూర్ గ్రామాల్లోని ఆలయాలను సందర్శించారు. పొచ్చెర గ్రామంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కుర్మె మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి చంటి, నాయకులు గంగారెడ్డి, భోజన్న, సురేందర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని కుమారి గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ రాథోడ్ సజన్, ఏఎంసీ వైస్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, ఎంపీటీసీ స్వాతి చంద్రశేఖర్, రాజు యాదవ్, గీత కరణ్ సింగ్, కిరణ్ కుమార్‌రెడ్డి ఉన్నారు.

భక్త మార్కండేయ నాటిక ప్రదర్శన

తాంసి: భీంపూర్ మండలంలోని అంతర్గాంలో భక్త మార్కండేయ నాటిక ప్రదర్శన నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి కళాకారుల గురువు మేకల కిష్టయ్య ఆధ్వర్యంలో 15 మంది బృందం సభ్యులు మార్కండేయ నాటక ప్రదర్శన చేపట్టారు. నాటిక చూసేందుకు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇందులో కళాకారులు మార్కండేయ, దత్తు, మేకల కిష్టయ్య, గురువు, శంకర్ పాల్గొన్నారు.

ఐటీడీఏ ముట్టడి జయప్రదం చేయండి


నినాదాలు చేస్తున్న మహిళా నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ సోమవారం నిర్వహించే ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గొడం రేణుక పిలుపునిచ్చారు. ముట్టడి కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే, పిట్టలవాడ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేలా తీర్మానం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఉయికె ఇందిరా, చంద్రకళ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ నృసింహస్వామి జాతర

తాంసి: మండలంలోని వడ్డాడి గ్రామంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ ఆవరణలో రెండు రోజులుగా కొనసాగుతున్న జాతర ఆదివారం ముగిసింది. మహా శివరాత్రి పండుగ రోజున యజ్ఞం, స్వామి కల్యాణం, భజన, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. జాతర చివరి రోజు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. తాంసి మండలంలోని జామిడి, కప్పర్ల, బండల్‌నాగాపూర్, గిరిగాం, పాలోది, సుంకిడి, దిమ్మ గ్రామాలతో పాటు మహారాష్ట్ర నుంచి జాతరకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. జాతరలో వెలిసిన దుకాణాలు సందడిగా మారాయి. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరించిన రథంలో స్వామివారిని ఊరేగించారు. పొన్నారి మార్కండేయ, లక్ష్మీనృసింహ ఆలయంలో ఎమ్మెల్యే బాపురావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు.


నృసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

అటెన్షన్ ప్లీజ్.. నిరుపయోగంగా బస్‌షెల్టర్



గుడిహత్నూర్: మండల కేంద్రంలోని జవహార్‌నగర్ సర్వీసు రోడ్డు పక్కన నిర్మించిన బస్‌షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని రోజులు ఇక్కడికి బస్సులు రావడం లేదు. దీంతో ప్రయాణికులు రెండు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి బస్సులు ఆపేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: జానీరెడ్డి, ఆర్‌ఎం, ఆర్టీసీ ఆదిలాబాద్, ఫోన్: 99592 25996

అన్ని కులాలకు సమ ప్రాధాన్యం

● ఎమ్మెల్యే జోగు రామన్న


సభ్యులతో ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్: తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తవార్ రాజేశ్వర్, కొత్తవార్ హరీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

ఆదిలాబాద్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ కాలనీలోని శ్రీ శివాలయాన్ని ఎమ్మెల్యే జోగు రామన్న ఆదివారం సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే యాదాద్రి ఆలయాన్ని సుందరంగా నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాపురావు

బోథ్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంతో పాటు కుచులాపూర్ సోమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కండేయ ఆలయానికి రూ. 50 లక్షలు మంజూరు చేయించాలని పద్మశాలి సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు విన్నవించగా.. మంజూరు చేయిస్తానని హామీఇచ్చారు. ఆయా కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మణ్‌సింగ్, సంజీవ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లింబాజీ, ఆత్మ చైర్మన్ సుభాష్, జగన్ రెడ్డి, రమణ గౌడ్, రాజు పాల్గొన్నారు.